# జిల్లాలో 85.49 శాతం పోలింగ్

- నల్లగొండ సజావుగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ
- 2018 కంటే పెరిగిన పోలింగ్ శాతం
- మునుగోడులో అత్యధికంగా 91.51 శాతం పోలింగ్ నమోదు
- అత్యల్పంగా నల్లగొండలో 81.5 శాతం మాత్రమే ఓట్లు
- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
- మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటెత్తిన ఓటర్లు
- కొన్నిచోట్ల రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- ఈవీఎంలలో భద్రంగా 144 మంది అభ్యర్థుల భవితవ్యం



నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ అధికారులు, సిబ్బంది

నల్లగొండ ప్రతినిధి, నవంబర్30(నమస్తేతెలంగాణ) : గత ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగిన నల్లగొండ జిల్లాలోని 6 నియోజకవర్గాల్లోనూ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల పరిధిలో ఉదయం నుంచే పోలింగ్ ఉత్సాహంగా ప్రారంభ మైంది. సమయం గడుస్తున్నా కొద్దీ ఓటర్ల సంఖ్య మరింత పెరుగుతూ వచ్చింది. ఒకటి, రెండు చోట్ల ఈవీఎంలు కాసేపు మొరాయించడం మినహా జిల్లాలో ఎలాం టి చెదురు మదురు ఘటనలు కూడా జరగలేదు. పలుచోట్ల మహిళలు, దివ్యాం గులు, యువతతో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. జిల్లాలోని మొత్తం 14,64,080 మంది ఓటర్లు ఉండగా.. వారి కోసం 1766 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 6 నియోజకవర్గాల పరిధిలో 144 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

### ఉదయం నుంచే ఉత్సాహంగా పోలింగ్

జిల్లా వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ఉత్సాహంగా ప్రారంభమైంది. పోలింగ్ సమయం కంటే ముందే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9 గంటల వరకు మొత్తం 8.66 శాతం పోలింగ్ నమోదు కాగా... తొలి రెండు గంటల్లో నాగార్జునసాగర్‌లో అత్యధికంగా 11.10 శాతం ఓట్లు పోలయ్యాయి. 11 గంటల వరకు జిల్లా అంతటా 22.74 శాతం పోలింగ్ నమోద యింది. ఇక్కడి నుంచి ఓట్ల నమోదు మరింతగా పెరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా అంతటా 39.20 శాతం ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం 3 గంటల వరకు 59.98 శాతం పోలింగ్ నమోదైంది. ఇక ఇక్కడి నుంచి భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం మొద లైంది. సాయంత్రం 5గంటల వరకు 75.24శాతం నమోదు కాగా... చాలా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి కని పించారు. పోలింగ్ తుది గడువు సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాల్లోకి వెళ్లిన వారందరికీ ఓటువేసే అవకాశం ఉండడంతో ఈ సంఖ్య ఉంది. దీంతో కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. సాయంత్రం ఐదు గంటల వరకు నకిరేకల్ నియోజకవర్గంలో అత్యధికంగా 82.34 శాతం పోలింగ్ నమోదైంది.

**గంటల వారీగా నమోదైన పోలింగ్ సరళి**

| 9 గంటలు | 11 గంటలు | 1గంట | 3గంటలు | 5గంటలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| దేవరకొండ | 8.58 | 27.23 | 33.04 | 55.27 | 88.95 |
| నాగార్జునసాగర్ | 11.10 | 22.98 | 40.20 | 61.10 | 85.58 |
| మిర్యాలగూడ | 6.60 | 21.06 | 39.21 | 59.12 | 83.47 |
| నల్లగొండ | 9.01 | 17.60 | 41.06 | 60.60 | 81.50 |
| మునుగోడు | 10.05 | 25.20 | 42.33 | 62.47 | 91.51 |
| నకిరేకల్ | 6.62 | 22.10 | 39.4 | 61.35 | 86.67 |
| మొత్తం | 8.66 | 22.74 | 39.20 | 59.98 | 85.49 |

**2023, 2018 పోలింగ్ శాతం**

| నియోజకవర్గం | 2018 శాతం | 2023 శాతం | తేడాశాతం |
|---|---|---|---|
| దేవరకొండ | 85.98 | 83.95 | 2.03 |
| నాగార్జున సాగర్ | 86.44 | 85.58 | 0.86 |
| మిర్యాలగూడ | 84.57 | 83.47 | 1.01 |
| నల్లగొండ | 84.13 | 81.50 | 2.63 |
| మునుగోడు | 91.07 | 91.51 | 0.44 |
| నకిరేకల్ | 88.53 | 86.67 | 1.86 |
| మొత్తం | 86.82 | 85.49 | 8.83 |

### స్ట్రాంగ్ రూమ్స్‌కు ఈవీఎంల తరలింపు

గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగ్గా... పలు నియోజకవ ర్గాల్లోని పెద్ద గ్రామాల్లో రాత్రి వరకు ఓటర్లు లైన్ కట్టారు. కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు ఓపికగా క్యూలైన్లలో నిల్చుని తమ చైతన్యాన్ని చాటారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ బూత్‌లో ఉన్న ఓటర్లు అందరినీ ఎంత సమయ మైన ఓటు వేయించాల్సి ఉన్నందున రాత్రి వరకూ అధికారులు పోలింగ్ నిర్వహించారు. అన్ని నియోజకవ ర్గాల్లో పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీ ఎంలు, వీవీ ప్యాట్‌లను భారీ పోలీసు భద్రత నడుమ ముందుగా నియోజక వర్గ కేంద్రాల్లోని రిసెప్షన్ కేంద్రాలకు సిబ్బందితో సహా తర లించారు. అక్కడి నుంచి జిల్లా కేంద్ర సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి స్టేట్ వేర్ హౌసింగ్ గోదాంల్లోని స్ట్రాంగ్‌రూమ్స్ లకి తరలించారు. భారీ బందోబస్తుతో నిరంతరం సీసీ కెమె రాల పర్యవేక్షణతో దీనికి రక్షణ కల్పించనున్నారు.

### ఈ నెల 3న కౌటింగ్

ఇక ఈ నెల 3న ఆదివారం దుప్పలపల్లి గోదాంలలోనే ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఆది వారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభిస్తారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లతో ఓట్ల లెక్కింపు మొదలుకానుంది. తర్వాత ఒక్కో రౌండ్‌లో 14 పోలింగ్ కేంద్రా లకు సంబంధించిన ఈవీఎంలను 14 టేబుళ్లపై లెక్కించనున్నారు. ఉదయం 10 గంటల వరకు ఫలితాల సరళి వెల్లడి కానుండగా మధ్యాహ్నం ఒంటి గంట వరకే మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి కానుందని అంచనా.


నల్లగొండ స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ బందోబస్తు

# అంచనాల్లో అభ్యర్థులు

- గెలుపుపై ఎవరికి వారు ధీమా
- బూత్‌ల వారీగా తమకు లభించిన ఓట్లపై ఆరా
- ఎవరికి వారుగా విశ్లేషణల్లో మునిగిన జనం
- ఆదివారం ఓట్ల లెక్కింపు.. మధ్యాహ్నానికి ఫలితాలు

నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గత ఎన్నికలతో పోలింగ్ శాతాన్ని పోల్చుతూ అందరూ అభ్యర్థులు, జిల్లా జనాలు సైతం ఫలితాలపై అంచనాల్లో మునిగిపోయారు. గత ఎన్నికల్లో మండలాలు, పోలింగ్ బూత్‌ల వారీగా ఎవ రికి ఎంత మెజారిటీ వచ్చింది? ప్రస్తుతం ఆయా బూత్‌ల పరిధిలో ప్రభావం చూపగల నాయకులు ఏయే పార్టీల వైపు ఉన్నారు? జనంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎంత సానుకూలత ఉంది. ఎంత మంది ప్రజా కూటమి వైపు అనుకూలంగా ఓటేశారు? అనే అంచనాలతో లోతైన విశ్లేషణలు పలువురు చేపడుతున్నారు. ఆది నుంచీ బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలకు జై కొడుతున్న జిల్లా జనం.. అందుకు తగ్గట్టుగానే అనుకూలంగా ఓట్లు వేసినట్లు ఆ పార్టీ నేతలు విశ్లేషణలు చేస్తున్నారు. ఇక పోల్ మేనేజ్ మెంట్‌లో ఎవ్వరూ సక్సెస్ అయ్యారనేది కూడా ఈ సారి కీలకంగా మారింది. నాన్ లోకల్ ఓటర్లు ఎటు మొగ్గు చూపారూ? స్థానిక ఓటర్ల పరి స్థితి ఏంటన్న కోణంలోనూ విశ్లేషణలు మొదలుపెట్టారు. ఆయా ప్రధాన పార్టీల అభ్య ర్థులు సైతం తమదే విజయం అంటూ దగ్గరి వాళ్లతో లెక్కలు సైతం వెల్లడిస్తున్నారు.

### హోరాహోరీగా పోరు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. గత ఎన్నికల్లో టీఆ ర్‌ఎస్ 9, కాంగ్రెస్ 3 స్థానా లను గెలుపొందింది. తరవాత హుజూర్‌నగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ రెండు స్థానాలను కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. ఇక నకిరేకల్ ఎమ్మెల్యే చిరు మర్తి లింగయ్య బీఆర్‌ఎస్‌లో చేరడంతో ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలు బీఆర్‌ఎస్ ఖాతాలోకి వచ్చి చేరాయి. కాగా 2014 ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఆరు స్థానాలు, కాంగ్రెస్ ఐదు, ఆ పార్టీ పొత్తులో సీపీఐ ఒక స్థానం గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ సారి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మెజార్టీ స్థానాల్లో హోరాహోరీ పోరు కనిపిం చింది. దీంతో ఆయా పార్టీల నేతలు ఎవ్వరికీ వారే తమకు అనుకూలంగా లెక్కలు వేసు కుంటున్నారు. తమ తమ స్థానాల్లో తమదే విజయ మంటూ సిట్టింగ్ ఎమ్మెల్యే లు.. తామే గెలుస్తున్నా మంటూ వాళ్ల ప్రత్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కౌంటింగ్‌కు ఇంకా రెండు రోజుల సమయం మిగిలి ఉన్నందున... ఇంకా పలు విశ్లే షణలకు, బెట్టింగులకు సైతం అవకాశముంది.

# యాదాద్రీశుడికి నిత్యోత్సవాలు


స్వామి, అమ్మవార్ల తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్ 30 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి నిత్యోత్సవాలు గురువారం శాస్త్రోక్తంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభా తంతో స్వామివారిని మేల్కొలిపి తిరువారాధన జరిపి, ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానా లయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరి పారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసిం హులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకు మార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండ పంలో సుదర్శ నారసింహహోమం జరిపి స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై ఊరేగించారు. స్వామి, అమ్మవా ర్లకు నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా జరి గింది. అనంతరం లక్ష్మీసమేతుడైన నారసింహు డిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా కల్యాణ తంతు నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులకు సువ ర్ణపుష్పార్చన జరిపించారు. తిరువీధి సేవ, దర్బార్ సేవ చేపట్టారు. రాత్రి స్వామివారికి తులసి సహ స్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజ నేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. ప్రధానాలయంతో పాటు అనుబంధ రామలింగే శ్వరస్వామి ఆలయం, పాతగుట్టలో కార్తీకమాస వేడుకలు విశేషంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 13 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడిం చారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ. 21,73,492 ఆదాయం సమకూ రిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశికధర్మ కర్త బి.నరసింహమూర్తి తెలిపారు.

# కార్యకర్తల కృషి అభినందనీయం

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య


సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

మోటకొండూర్, నవంబర్ 30 : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని బీఆ ర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించాలని, నిరంతరం ప్రచారం చేపట్టిన పార్టీ ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సమావే శంలో ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ సెక్రటరీ జనరల్ సిర బోయిన నర్సింహులుయాదవ్, నాయకులు బొట్ల శ్రీనివాస్, పైళ్ల పాండురంగారెడ్డి, బీరయ్య పాల్గొ న్నారు.